Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సోమవారం 14.06.2024

# DYNAMIC

## ప్యాసింజర్ రైలుని ఢీకొన్న గూడ్స్ ట్రైన్..
### ఐదుగురి మృతి

- 20-25 మంది ప్రయాణికులకు గాయాలు
- పట్టాలు తప్పిన కంచన్‌జుంఘా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 2 కోచ్‌లు
- పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం
- ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు



# బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక: మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణవీణ, నల్లగొండ



నల్లగొండ పట్టణంలో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఈద్గాలో ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక: మంత్రి కోమటిరెడ్డినల్లగొండ: నల్లగొండ పట్టణంలో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఈద్గాలో ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. బక్రీద్ అంటే త్యాగాలకు ప్రతీక అన్నారు. నల్లగొండ పట్టణంలో గత 30 ఏండ్లుగా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అన్నదమ్ములుగా కలిసి ఉంటున్నారని చెప్పారు. పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఈద్గాను అభివృద్ధి చేస్తామన్నారు.

## పోలవరం చేరుకున్న సీఎం చంద్రబాబు.. ప్రాజెక్టుపై ఏరియల్ సర్వే.. నిర్మాణ పనులపై సమీక్ష




తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి పోలవరంలో పర్యటిస్తున్నారు చంద్రబాబు నాయుడు. గతంలో ప్రతీ సోమవారం పోలవరం పేరుతో ఆయన నిర్మాణ పనులపై సమీక్ష జరిపేవారు. ఇప్పుడు కూడా అదే రీతిలో సోమవారం నాడు పోలవరాన్ని సందర్శిస్తున్నారు బాబు. ప్రాజెక్టు పురోగతి విషయంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన చంద్రబాబు అధికారులను వివరాలు అడిగి తెలుసుకోనున్నారు.

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్లో మరణించిన నక్సలైట్లలో ఆరుగురిపై రూ.48లక్షల రివార్డ్

తెలంగాణవీణ,జాతీయం

» ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు నక్సలైట్లకు మధ్య కాల్పులు
» ఎనిమిది మంది మావోలు హతం
» మరణించిన వారిలో ఆరుగురిపై భారీ రివార్డు



ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని నిర్దిష్ట జిల్లాలను నక్సల్ ప్రభావిత ప్రాంతాలుగా పిలుస్తారు. దీని కారణంగా స్థానికులు, గిరిజనులు, గ్రామీణ ప్రజలు భయపడేవారు. అయితే పోలీసులు ఈ ప్రాంతాలలో నక్సల్ వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇందులో ఈ శనివారం ఎనిమిది మంది నక్సలైట్లను పోలీసులు హతమార్చారు. వారిలో ఆరుగురు సీనియర్ ర్యాంక్ కేడర్లు ఉన్నారు. ఈ నక్సలైట్లపై రూ.48 లక్షల రివార్డు ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా కుతుల్-ఫర్సబెడా, కొడమెట గ్రామాల సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా సిబ్బంది, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఎనిమిది మంది నక్సలైట్లు మరణించారు. వీరిలో ఆరుగురు నక్సలైట్లు సీనియర్ ర్యాంక్ కేడర్లని, వీరు మిలటరీ కంపెనీ నంబర్ 1 , పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (PLGA)కి చెందిన మాద్ డివిజన్ సప్లై టీమ్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు. ఈ నక్సలైట్లందరిపై దాదాపు రూ.48 లక్షల రివార్డును ప్రకటించారు.



* TDP కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారు
* అనంతపురంలో టీడీపీ కార్యకర్తను దారుణంగా హత్యచేశారు
* చంద్రబాబు ఆదేశాలు పాటించి సహనంగా ఉన్నాం
* మా సహనాన్ని పరీక్షించొద్దు- మంత్రి నారాలోకేష్

## లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలే ప్రసక్తే లేదు



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలే ప్రసక్తే లేదని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వార్నింగ్
* మహిళలకు అన్యాయం జరగకుండా చూస్తానని ప్రకటన
* అవసరం మేరకు న్యాయ పోరాటం చేస్తాం
* సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కావడానికి వీలు లేదన్న హోం మంత్రి

లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత.. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆమె.. ఇప్పటికీ కొంత మంది పోలీసు అధికారుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రక్తం ప్రవహిస్తున్నట్లుగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు.. మీకు ఇంకా జగన్ మోహన్ రెడ్డిపై ప్రేమవుంటే, ఉద్యోగానికి రాజీనామాలు చేసి ఆ పార్టీకోసం పనిచేసుకోండి అంటూ సలహా ఇచ్చారు.. కానీ, లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరు తప్పుచేసిన వదిలే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు.. మహిళలకు అన్యాయం జరగకుండా చూస్తాను.. అవసరం మేరకు న్యాయ పోరాటం చేస్తాం అన్నారు. సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కావడానికి వీలు లేదన్నారు. పంచగ్రామాల భూ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు హోంశాఖ మంత్రి అనిత

## ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

తెలంగాణవీణ, హైదరాబాద్

* కానిస్టేబుల్ సురేశ్‌ను అభినందించిన రేవంత్ రెడ్డి
* యూపీఎస్సీ రాయాల్సిన ఓ యువతని సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన సురేశ్
* యువతికి పరీక్షకు ఆలస్యం కావడంతో సురేశ్ పోలీస్ బైకుపై ఎగ్జామ్ సెంటర్ వద్ద దిగబెట్టిన వైనం



రాజేంద్రనగర్‌లో నిన్న యూపీఎస్సీ ప్రిలిమ్స్ రాయాల్సిన ఓ యువతని సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేశ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. "వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా సాటి మనిషికి సాయం చేయడం బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేశ్‌కు నా అభినందనలు. సురేశ్ సహకారంతో సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకున్న సోదరి యూపీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆల్ ది బెస్ట్" అంటూ సీఎం రేవంత్ పోస్ట్ చేశారు. కాగా, ఆదివారం యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు వెళ్తున్న ఓ యువతికి ఆలస్యం కావడంతో కానిస్టేబుల్ సురేశ్ ఎగ్జామ్ సెంటర్ వద్ద దిగబెట్టారు. మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఉన్న ఓ యువతి.. ఆర్టీసీ బస్సుల్లో మైలార్‌దేవుపల్లి పల్లెచెరువు బస్టాప్ వద్ద దిగారు. అక్కడి నుంచి పరీక్ష కేంద్రం చాలా దూరం. పైగా సమయం మించిపోతుండడంతో ఆమె కంగారు పడుతున్నారు. అది గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న సురేశ్ ఆమె వద్ద వెళ్లి విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెను పోలీస్ బైకుపై పరీక్ష కేంద్ర వద్దకు తీసుకెళ్లి దిగబెట్టారు.